TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 98 | బుధవారం 12 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



ఝార్ఖండ్ విద్యార్థుల నిరసన..

## తమ చర్యలను సమర్థించుకున్న పోలీసులు

రాంచీలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైన విద్యార్థుల ర్యాలీకి అడ్డంకులు సృష్టించిన వారి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అయితే, అసెంబ్లీ వైపు పెద్ద సంఖ్యలో వస్తున్న విద్యార్థులను అదుపు చేసేందుకు పరిమితస్థాయిలో బలప్రయోగాన్ని రాష్ట్ర పోలీసు వర్గాలు సమర్థించుకున్నాయి. ర్యాలీ సందర్భంగా పోలీసులు వాటర్ క్యానన్, భాష్పవాయువును ప్రయోగించారు.

2




కేరళ పేరును కేరళంగా మార్చే

## బిల్లుకు లోక్‌సభ ఆమోదం..

కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ ఇవాళ (మంగళవారం) ఆమోదం తెలిపింది. విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే బిల్లును సభలో ప్రవేశపెట్టి మూజువాణి ఓటుతో ఆమోదించారు. రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని కోరుతూ కేరళ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది.

2



2

హిమాచల్ ప్రదేశ్‌లో బీభత్సం..

## భారీ వర్షాలకు 157 మంది మృతి..

హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇప్పటివరకు 157 మంది మృతిచెందగా.. 257 మంది గల్లంతయ్యారు. జూన్ 30 నుంచి ఆగస్టు 9 మధ్య కాలంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి కారణాలతో ఏకంగా 68 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 89 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాతపడ్డారు.

పేద పిల్లల కలలకు చిరునామాగా..

# యంగ్ ఇండియా స్కూల్స్

- ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్య
- ప్రతి నియోజకవర్గంలో ఈ విద్యాలయాలు
- కలలకు పునాదులు వేయాలంటే సంకల్పం ఉండాలి
- ఆ సంకల్పంతోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్
- నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలు
- తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి'
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో..



తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు.



తెలంగాణను హెచ్ఐవీ

## రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



2

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనకు రేపు(బుధవారం) భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.



2

అమిత్ షా సభకు

## రావాలి.. విపక్షాల నినాదాలు..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. మంగళవారం పార్లమెంట్ ద్వారం వద్ద విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు.

## రేవంత్‌రెడ్డి షెల్ కంపెనీల బాగోతాన్ని బయట పెడతాం: కేటీఆర్



2

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ (ువంతీఖుష్) సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయీ కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు.



2

పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు

## పాల్పడితే కఠిన చర్యలు: మంత్రి తుమ్మల

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ) ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు పత్తి అమ్మే పరిస్థితి రాకూడదని పేర్కొన్నారు. 2026-27 సీజన్‌లో 46.33 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నట్లు అంచనా వేశామని తెలిపారు. ఈరోజు (మంగళవారం) సీసీఐ అధికారులతో పత్తి కొనుగోళ్లపై మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఝార్ఖండ్ విద్యార్థుల నిరసన.. తమ చర్యలను సమర్థించుకున్న పోలీసులు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

రాంచీలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైన విద్యార్థుల ర్యాలీకి అడ్డంకులు సృష్టించిన వారి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అయితే, అసెంబ్లీ వైపు పెద్ద సంఖ్యలో వస్తున్న విద్యార్థులను అదుపు చేసేందుకు పరిమితస్థాయిలో బలప్రయోగాన్ని రాష్ట్ర పోలీసు వర్గాలు సమర్థించుకున్నాయి. ర్యాలీ సందర్భంగా పోలీసులు వాటర్ క్యానన్, భాష్పవాయువును ప్రయోగించారు. లాఠీ చార్జ్ కూడా జరిగింది. రోడ్డు క్లియర్ చేయాలని పదే పదే అభ్యర్థించినా నిరసన కారులు పట్టించుకోలేదని పోలీసు వర్గాలు తెలిపాయి. కొందరు బ్యారికేడ్లను ధ్వంసం చేశారని, వాహనాలను అడ్డుకున్నారని ఆరోపించాయి. మరోవైపు, ఎలాంటి హెచ్చరికలు లేకుండానే పోలీసులు బలప్రయోగానికి దిగారని విద్యార్థులు ఆరోపించారు. లాఠీ చార్జ్ సందర్భంగా కనీసం 100 మందికిపైగా విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేశారని ఓ యువకుడు ఆరోపించారు. పరస్పర ఆరోపణల నేపథ్యంలో ర్యాలీకి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. అడ్డంకులు సృష్టించిన వారు ఎవరో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటి నిరసనల్లో 14 మంది పోలీసులకు గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ఒకరికి తీవ్ర గాయమైందని అన్నారు. అయితే, పరిస్థితిని అదుపు చేసేందుకు వీలైనంత పరిమితిస్థాయిలోనే బలప్రయోగం చేశామని రాంచీ ఎస్ఎస్పీ రాకేశ్ రంజన్ చెప్పారు.

# కేరళ పేరును కేరళంగా మార్చే బిల్లుకు లోక్‌సభ ఆమోదం..

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ ఇవాళ (మంగళవారం) ఆమోదం తెలిపింది. విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే బిల్లును సభలో ప్రవేశపెట్టి మూజువాణి ఓటుతో ఆమోదించారు. రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని కోరుతూ కేరళ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది. అయితే, బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ బిల్లుపై ప్రక్రియను కొనసాగించిన సభ.. చివరకు మూజువాణి ఓటుతో ఆమోదించింది. తదుపరి ప్రక్రియలో భాగంగా బిల్లును రాజ్యసభకు పంపనున్నారు. రాష్ట్ర అధికారిక పేరును మలయాళంలో 'కేరళం'గా ఉపయోగిస్తున్న నేపథ్యంలో అదే పేరును రాజ్యాంగపరంగానూ అమలు చేయాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకొచ్చిన సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించింది. కాగా, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీస్ చర్యలకు గాను పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి.

# హిమాచల్ ప్రదేశ్‌లో బీభత్సం.. భారీ వర్షాలకు 157 మంది మృతి..

సిమ్లా: అన్వేషనేత్రం ప్రతినిధి

హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇప్పటివరకు 157 మంది మృతిచెందగా.. 257 మంది గల్లంతయ్యారు. జూన్ 30 నుంచి ఆగస్టు 9 మధ్య కాలంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి కారణాలతో ఏకంగా 68 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 89 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువా తపడా ్డరు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు దాదాపు 900 ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వం సమయ్యాయి. దీంతో సుమారు రూ.886 కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం వెల్లడించింది. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా కుల్లు, మండి జిల్లాలు అత్యంత తీవ్రంగా ప్రభావితమయ్యాయి. సుమారు 161 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) వారం రోజులుగా పని చేయడం లేదు. వీటిలో అత్యధికంగా మండిలో 77, సిమ్లాలో 43, కుల్లులో 40 డీటీఆర్‌లు పని చేయకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాల కారణంగా ఏటా కురిసే భారీ వర్షాల మాదిరిగానే ఈ ఏడాదీ వానలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా కుల్లు అంతటా నదులు, వాగుల్లో నీటిమట్టాలు అకస్మాత్తుగా పెరిగాయి. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు ముంచెత్తడం వంటి భయంకరమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి. అలాగే పలు జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటం, భూమి కుంగిపోవడం వల్ల సుమారు 259 రహదారులు ధ్వంసమయ్యాయి. అత్యంత తీవ్రంగా ప్రభావితమైన మండిలో 120 రోడ్లు మూతపడగా.. ఆ తర్వాత చంబా- 42, కుల్లు- 40, సిమ్లాలో 30 చొప్పున రోడ్లు దెబ్బతిన్నాయి. కాగా, రహదారులను పునరుద్ధరించేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన పని చేస్తుండగా.. వర్షాల కారణంగా ఆటంకం ఎదురవుతోంది. దీనికి తోడు హిమాచల్ ప్రదేశ్ అంతటా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారిక లెక్కల ప్రకారం 54 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా, ఇంత నష్టం జరిగినా హిమాచల్ ప్రదేశ్ కష్టాలు మాత్రం ఇంకా తీరలేదు. కాంగ్రా, మండి, హమీర్‌పూర్, సిమ్లా, సిర్మౌర్ జిల్లాలకు భారీ వర్ష సూచనలు ఉన్నట్లు సిమ్లా ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆ ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే చంబా, కుల్లు, సోలన్, బిలాస్‌పూర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# అమిత్ షా సభకు రావాలి.. విపక్షాల నినాదాలు..

ఇంటర్నెట్ డెస్క్:

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. మంగళవారం పార్లమెంట్ ద్వారం వద్ద విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. ఢిల్లీలో విద్యార్థుల నిరసనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆందోళనపై జరిగే చర్చకు హోం మంత్రి అమిత్ షా సమాధానమిస్తారని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వ సమాధానాన్ని శాంతియుతంగా వినవలసి ఉంటుందని రిజిజు అన్నారు. కాగా, జార్ఖండ్‌లో ఉద్యోగార్థులపై పోలీసుల చర్య, అయోధ్య రామమందిర విరాళాల అపహరణకు నిరసనగా అధికార, విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. మంగళవారం పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద ఎన్డీయే, విపక్ష ఎంపీలు పోటాపోటీగా నినాదాలు చేశారు. జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలపై చర్చ నుంచి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోతున్నారని ఎన్డీయే ఎంపీలు ఆరోపించారు. ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా జవాబుదారీతనం వహించాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. కాగా, విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సభను బుధవారానికి వాయిదా వేశారు.

# పేద పిల్లల కలలకు చిరునామాగా.. యంగ్ ఇండియా స్కూల్స్

ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్య

ప్రతి నియోజకవర్గంలో ఈ విద్యాలయాలు

కలలకు పునాదులు వేయాలంటే సంకల్పం ఉండాలి

ఆ సంకల్పంతోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలు

తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి'

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్..

'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

# తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనకు రేపు(బుధవారం) భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రేపు ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు తెలిపారు. హెచ్ఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హెచ్ఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచ్ఐవీ పాజిటివ్' నినాదంతో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. రేపు ఈ ర్యాలీలో మంత్రులు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించనున్నారు. కాలేజీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ర్యాలీలో పాల్గొననున్నారు.

# రేవంత్‌రెడ్డి షెల్ కంపెనీల బాగోతాన్ని బయట పెడతాం: కేటీఆర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ (౧వంతీఖుష్) సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయి కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు.

**శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా..?**

శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గారా.? అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెకరాలను కేటాయించడంపై కేసు నమోదైందని ప్రస్తావించారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఎనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి ఆ సంస్థతో సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌ను కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని పేర్కొన్నారు.

**అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తాం..**

తెలంగాణలో రూ.74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత తమ పార్టీ నేతలు, న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళు ్తుందా.?, లేదా.? స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆర్ఎంబీ అజెండాను మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్రప్రభుత్వం చెప్పినా రాష్ట్ర బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ఈ ప్రభుత్వం చేయాల్సిన పనిని సక్రమంగా చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# పాలకుర్తి సాగునీటి పనులను వేగవంతం చేయాలి..

చెన్నూరు పాలకు5 రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..

హనుమకొండ: చింతగట్టులోని జజు వరంగల్ ఇరిగేషన్ కార్యాలయంలో జే. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (జీజ=-ఖూ×ూ)పై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన శాసనసభ్యులతో జుచీజ ఓ.వి. రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సహచర ఎమ్మెల్యేలతో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పాల్గొని పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి సమస్యలు, దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గానికి ఎంతో కీలకమైన పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. రిజర్వాయర్ పనులు పూర్తయితే నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి వసతి మరింత మెరుగుపడి, వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండా సమీపంలో కాలువ క్లియరెన్స్ లేకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి కాలువలో ఉన్న అడ్డంకులను తొలగించి, రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గంలోని దేవాదుల కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టు ప్రాంతాల్లో నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే లేవనెత్తిన సమస్యలపై స్పందించిన జుచీజ ఓ.వి. రమేష్ బాబు గారు, సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన





చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధర్మగడ్డ తండా సమీపంలోని కాలువ సమస్యను పరిశీలించి క్లియరెన్స్ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనుల పురోగతిని వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.



# మెగా టెక్స్‌టైల్ పార్క్ పురోగతిపై కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీఎం మిత్ర (ౘవీ వీ×ు=ూా) మెగా టెక్స్‌టైల్ పార్క్ అమలు పురోగతిపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్క్‌లో భూసేకరణ, మౌలిక వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, ఉత్పత్తి ప్రారంభం, ఉద్యోగాల కల్పనపై వివరాలు వెల్లడించాలని ఎంపీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా స్థానిక యువత, మహిళలు, ఎస్సీలు, ఇతర వెనుకబడిన వర్గాలకు ఎన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా లోక్‌సభలో దేశవ్యాప్తంగా ఏడు పీఎం మిత్ర పార్కులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో తెలంగాణలోని వరంగల్‌ను ఒక ప్రాంతంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. వరంగల్ పార్క్‌ను బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరీలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.కేంద్రం సమాధానంపై ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ పీఎం



మిత్ర పార్క్ కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్టు కాకుండా తెలంగాణలోనే అతిపెద్ద ఉపాధి, పెట్టుబడుల కేంద్రంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే భవిష్యత్తులో ప్రకటించిన లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన వేగంగా పెరగాలని అన్నారు.వరంగల్‌లోని యువతకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన ఉద్యోగాలు, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బలహీన వర్గాలకు పార్క్‌లో తగిన ప్రాధాన్యత కల్పించేలా కేంద్రం ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.వరంగల్‌ను జౌళి రంగానికి జాతీయ స్థాయి హబ్‌గా తీర్చిదిద్దేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. వరంగల్ ప్రజలకు మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు తీసుకురావడానికి తన ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.





మాసనగారి నాగరాజు మాదిగ.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ూజ విభాగం కార్యదర్శి.
ఉమ్మడి మెదక్ జిల్లా అందోలు నియోజకవర్గం.
జై కాంగ్రెస్ జై భీమ్ జై భరత్

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ బలం




ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమానికి భారీ ప్రజాదరణ
ప్రజల ఆశీస్సులతో మరోసారి అధికారంలోకి వస్తాం
క్విట్ ఇండియా స్ఫూర్తిని యువత కొనసాగించాలి
ప్రజా ఉద్యమాలే ప్రజాస్వామ్యానికి బలం


## రంగు వినోద గారి దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..

పెద్దవంగర మండలం కొరిపెల్లి గ్రామ సర్పంచ్, పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి గారి తల్లి రంగు వినోద గారి దశదిన కర్మ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగు వినోద గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం రంగు మురళి గారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు



ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






జనగాం పట్టణ ప్రజలకు ముఖ్య సమాచారం ప్రియమైన పట్టణ ప్రజలారా, ప్రభుత్వం అందిస్తున్న చేయూత పెన్షన్ పథకం ద్వారా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులు తదితర అర్హులు ప్రయోజనం పొందవచ్చు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. ప్రజా సంక్షేమమే నా లక్ష్యం... జనగాం పట్టణ అభివృద్ధే నా ధ్యేయం. ?? మీ లిఆసరి సందీప్ యాదవ్‌లియాదవ్ చైతన్య వేదిక జనగాం జిల్లా అధ్యక్షులు లికాంగ్రెస్ పార్టీ నాయకులు -- జనగాం

## కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి: వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

### ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లకు త్వరగా అనుమతులివ్వాలి

జంతువుల కదలికలపై వీడియో, ఆడియో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి: ఎంపీ కడియం కావ్యలి కాకతీయ జూలాజికల్ పార్కు అభివృద్ధికి కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (జూావీూా) నిధులు మంజూరు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్‌ను కలిసి వినతిపత్రం అందజేసి వివరించారు.

హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్కులో సింహాల ఎన్‌క్లోజర్, నైట్ షెల్టర్, హైనా, జాకల్, వైల్డ్‌డాగ్ ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లు, సరీసృపాల ఎన్‌క్లోజర్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ అటవీ శాఖ ఇప్పటికే కేంద్ర జూ అథారిటీకి సమర్పించిందని ఎంపీ తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు సవరణలు చేసి డిజైన్లు, డ్రాయింగ్‌లు సమర్పించినందున వాటికి త్వరగా ఆమోదం ఇవ్వాలని కోరారు.సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జూలాజికల్ పార్కులో జంతువుల సంరక్షణతో పాటు మొక్కల పెంపకం, పచ్చదనం అభివృద్ధి, పార్కు విస్తరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాంపా నిధులను విడుదల చేసి ఈ పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జంతువుల కదలికలు, ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ వాటి సంరక్షణ, భద్రతను పర్యవేక్షించేందుకు వీడియో, ఆడియో రికార్డింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎంపీ సూచించారు. ఆధునిక పర్యవేక్షణ సదుపాయాలతో జంతువుల సంరక్షణ మరింత సమర్థంగా చేపట్టవచ్చని తెలిపారు.కాకతీయ జూలాజికల్ పార్కును వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ విద్య, ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తే వరంగల్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయని ఎంపీ పేర్కొన్నారు. ఎంపీ డా. కడియం కావ్య చేసిన విజ్ఞప్తులపై కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్ సానుకూలంగా స్పందించారు. కాకతీయ జూలాజికల్ పార్కు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య వెల్లడించారు.




## మార్నింగ్ వాక్ ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలి: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు.



యాదాద్రి భువనగిరి జిల్లా: గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రతిరోజూ మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులు, బీఎల్ఏలు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే మున్సిపాలిటీల్లో వార్డు కౌన్సిలర్లు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై మార్నింగ్ వాక్ నిర్వహించాలని తెలిపారు. మార్నింగ్ వాక్ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా పథకాలకు అర్హులైన నిజమైన లబ్ధిదారులను గుర్తించి, వారికి సంబంధించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, గుర్తించిన వివరాలను సంబంధిత గ్రామ సెక్రటరీలకు, వార్డు అధికారులకు, మండల కేంద్రాల్లోని ఎంపీడీవోలకు అందించాలని బీర్ల అయిలయ్య గారు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పథకాలు అందేలా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. "ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, అర్హులను గుర్తించడం, ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడడం మనందరి బాధ్యత" అని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు పేర్కొన్నారు.

## భవనాలు నిర్మించడం సులభమే... కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి.

ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ... కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ... ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు... పేద కుటుంబాల పిల్లలను రేపటి






శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి.

దేవరకద్ర శాసన సభ్యులు
ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కార్

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# నిరసనల అణచివేతే పరిష్కారమా?



ప్రజల సమస్య నిజమైనదైతే, నాయకత్వం విశ్వసనీయమైతే, ఉద్యమం మరింత బలపడే అవకాశమూ ఉంటుంది. అందుకే ప్రజాస్వామ్యంలో సంభాషణ, సంప్రదింపులు, పారదర్శకత అత్యంత అవసరం. ఇక్కడ ప్రతిపక్షాల బాధ్యత కూడా తక్కువ కాదు. ప్రజా సమస్యలను రాజకీయ లాభనష్టాల కోణంలో కాకుండా పరిష్కార దిశగా తీసుకెళ్లాలి. నిరసనలను కేవలం ప్రభుత్వ వ్యతిరేక ప్రచార వేదికగా మార్చడం కూడా ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. అలాగే ప్రభుత్వం ప్రతి విమర్శను దేశద్రోహంగా, విదేశీ కుట్రగా చిత్రీకరించడం కూడా ప్రజాస్వామ్య సంస్కృతికి హానికరం. ఐరమ్ షర్మిలా నుంచి సోనమ్ వాంగ్‌చుక్ వరకు వచ్చిన ప్రతి ఉద్యమం ఒకే సందేశాన్ని ఇస్తోంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాగొంతుకకు అత్యంత శక్తివంతమైన ఆయుధం నిరసన. ఓటు వేసిన తర్వాత కూడా ప్రజలు తమ అసంతృప్తిని, బాధను, డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించే రాజ్యాంగబద్ధమైన మార్గమే శాంతియుత ఆందోళన. అయితే భారత రాజకీయ చరిత్రను పరిశీలిస్తే, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఒకే ధోరణి కనిపిస్తుంది. అది నిరసనలను వినడం కంటే వాటిని కాలయాపనతో బలహీనపరచడం. చివరికి ఉద్యమం అలసిపోతుందని, ప్రజలు చెదిరిపోతారని, నాయకత్వం నీరుగారుతుందని అధికార యంత్రాంగం భావిస్తుంది. ఇదే అంశాన్ని ఇటీవల సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష, కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి ఉద్యమాల నేపథ్యంలో మళ్లీ దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. వరదలపై తగని ఉదాసీనత భారత ప్రజాస్వామ్య చరిత్రలో నిరసనలను ఎదుర్కొన్న ప్రభుత్వాల వైఖరిలో పెద్దగా మార్పు కనిపించదు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా, ప్రజల ఆందోళనలను తక్షణమే పరిష్కరించేందుకు ముందుకు రావడం కంటే వాటిని చట్టపరమైన చర్యలు, పరిపాలనా నియంత్రణలతో ఎదుర్కొనే ధోరణే ఎక్కువగా కనిపించింది. మణిపూర్‌కు చెందిన ఐరమ్ షర్మిలా పదహారేళ్ల పాటు సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం (ఎఎఫ్ఎస్‌పిఎ) రద్దు కోసం నిరాహార దీక్ష చేసినా, ఆమె డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోలేదు. అరెస్టులు, బలవంతపు ఆహార సరఫరా వంటి చర్యలతో ఉద్యమాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించింది. లడఖ్‌కు చెందిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమం సందర్భంలోనూ ప్రభుత్వ స్పందనపై ఇలాంటి ప్రశ్నలే తలెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యంలో విభేదాలను అణచివేయడమే ప్రభుత్వ బాధ్యతా? లేక ప్రజలతో సంభాషించి వారి ఆందోళనల సారాంశాన్ని అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించడమా? అనే మౌలిక ప్రశ్న మరోసారి జాతీయ చర్చకు కేంద్రబిందువైంది. ప్రజాస్వామ్య వ్యవస్థ బలప్రయోగంతో కాదు, పరస్పర విశ్వాసం, సంభాషణ, రాజ్యాంగబద్ధమైన చర్చలతోనే మరింత బలపడుతుందనే విషయాన్ని ఈ పరిణామాలు మరోసారి గుర్తు చేస్తున్నాయి. కేంద్రం కదిలితేనే తుమ్మిడిహట్టి సాకారం ప్రభుత్వం దృష్టిలో చట్టవ్యవస్థ, శాంతిభద్రతలు కాపాడటం బాధ్యత. కానీ అదే సమయంలో శాంతియుత నిరసన హక్కును కూడా గౌరవించాల్సిన బాధ్యత ఉంది. ఈ రెండింటి మధ్య సమతుల్యత కోల్పోయినప్పుడు ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ఉద్యమాలను బలప్రయోగంతో అణచివేయడం తాత్కాలికంగా ఫలితాన్నివ్వొచ్చు. కానీ ప్రజల మనసుల్లో అసంతృప్తిని మరింత పెంచుతుంది. భారత రాజకీయ చరిత్రలో రైతు ఉద్యమం దీనికి పెద్ద ఉదాహరణ. మొదట కేంద్ర ప్రభుత్వం ఉద్యమాన్ని పెద్దగా పట్టించుకోలేదు. కాలక్రమేణా ఉద్యమం బలపడింది. ఏడాది పాటు కొనసాగిన ఆందోళన తర్వాత చివరకు మూడు వ్యవసాయ చట్టాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. అంటే ప్రజాస్వామ్యంలో దీర్ఘకాలిక, శాంతియుత ఉద్యమాలకు ప్రభావం ఉంటుందని చరిత్ర చెబుతోంది. పతి డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే అంగీకరించాలా? అనే ప్రశ్నలు కూడా ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని వినాలి. అదే సమయంలో విధాన నిర్ణయాలను చట్టపరమైన, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియల ద్వారా తీసుకోవాలి. కాబట్టి సంభాషణే సరైన మార్గం. నిర్లక్ష్యం కాదు, అణచివేత కాదు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల్లో ఒక ముఖ్యమైన అంశం సోషల్ మీడియా ప్రభావం. ఒకప్పుడు ఉద్యమం స్థానికంగా ఉండేది. ఇప్పుడు నిమిషాల్లో దేశవ్యాప్తంగా వ్యాపిస్తోంది. వీడియోలు, ప్రత్యక్ష ప్రసారాలు, ప్రజల స్పందన ఉద్యమానికి కొత్త శక్తిని ఇస్తున్నాయి.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హెూండా షోరూంలో ఇటీవల హెూండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ా% యువతకు నచ్చే విధంగా హెూండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హెూండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున



మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హెూండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హెూండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హెూండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

## వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ : పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్గీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా సీతారామచంద్రస్వామి వారి మాస కళ్యాణం





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11( అన్వేషనేత్రం):**

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలోని సీతారామచంద్రస్వామి వారి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా మంగళవారం స్వామివారి మాస కళ్యాణంను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు.పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రోక్తంగా కళ్యాణతంతును నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి నకర కంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్,ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమ సుమన్, వాసా కృష్ణ,చి0త వెంకన్న, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో ఆషాడ మాసం గోరింటాకు పండుగ సంబరాలు.

**మహిళా కౌన్సిలర్లు మంజుల,లావణ్య, విజయలక్ష్మి, ఆధ్వర్యంలో.**





**నేరేడుచర్ల, ఆగస్టు 1 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల మున్సిపాలిటీలో పరిధి లోని 4,8,14వ వార్డ్ మహిళా కౌన్సిలర్లు కొణతం మంజుల వెంకటరెడ్డి, తాళ్ల లావణ్య సురేష్ రెడ్డి, సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వరరావు కోఆప్షన్ సభ్యురాలు పొనుగోటి శోభ జంగారావు ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలందరూ కలిసి ఒకే చోట గోరింటాకును కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలతో కలిసి సంప్రదాయ సిద్ధంగా ఒకరి చేతులకు ఒకరు గోరింటాకు పెట్టుకున్నారు.అనంతరం కౌన్సిలర్ల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో గోరింటాకు పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి మహిళలకు సాంప్రదాయమన్నారు. గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్యానికి మంచిదని సూచించారు. సాంప్రదాయాలను కొనసాగించే బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు. ఆషాడమాసం గోరింటాకు పండగ మహిళలకు చాలా ఉపయోగకరం సంతోషకరమైనది మహిళలు కోరారు.ఈ కార్యక్రమంలో మహిళలు తడకమల్ల అరుణ, నంద్యాల జీవిత రెడ్డి, తాళ్ల విజిత, పద్మ, మౌనిక, శిరీష, పూజ, బైరెడ్డి కవిత,ఏమిరెడ్డి శోభ, పాల్గొన్నారు.




# చైర్మెన్ పదవికోసం జక్కిడి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని బద్నామ్ చేయడం భావ్యమా బుడ్డా - ఎల్ బి నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్

బుడ్డా సత్యనారాయణ ని చైర్మెన్ పదవికోసం జక్కిడి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని బద్నామ్ చేయడం భావ్యమా అని ఎల్ బి నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్ అన్నారు . ఈరోజు ఎల్ బి నగర్ సీఐ వినోద్ గారిని ని కలిసి గత కొంతకాలంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మీద సోషల్ మీడియాలో ఫేక్ ఏ ఐ ఆడియో వీడియోలు సృష్టించి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ని బ్లాక్ మెయిల్ చేస్తూ రాజకీయంగా అవమానపరుస్తూ పరువు తీస్తున్న హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ అతని అనుచరుల మీద చర్య తీసుకోవాలని ఏ.సి.పి కి వినతి పత్రం ఇచ్చినట్లు మన్సూరాబాద్ డివిజన్ పత్రిక విలేకర్ల సమావేశంలో శివ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతు గత కొద్దిరోజులుగా సోషల్ మీడియా లో బుడ్డా సత్యనారాయణ గారు జక్కిడి ప్రభాకర్ రెడ్డి మీద కల్పిత ఏ ఐ వీడియోలు , వాయిస్ రికార్డ్ చూసి కులం పేరుతో దూషించినాడు అని ఎస్ సి ,ఎస్ టి కేసులు నమోదు చేయాలి అని ధర్నాలు



చేయడం ఎంత వరకు న్యాయం అని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్ ప్రశ్నించారు. బుడ్డా సత్యనారాయణం గారు మిములన్ని జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారు మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులను చేసింది నిజం కదా బుడ్డా

గత 15 సవంత్సరాలుగా మీ రాజకీయ ఆర్థిక ఎదుగుదల లో జక్కిడి ప్రభాకర్ రెడ్డి పాత్ర లేదని ప్రమాణం చేయగలవ అని శివ కుమార్ అన్నారు . నేడు ఏకలవ్య కార్పొరేషన్ చైర్మెన్ పదవికోసం జక్కిడి ప్రభాకర్ రెడ్డి మీద మంది మాటలు విని కేసులు బుక్ చేయాలనీ కుల సంఘాల తో దర్నా చేయడం ఎంతవరకు న్యాయం ఒక్కసారి గుండెలమీద చేయివేసుకొని ఆలోచించుకో బుడ్డా సత్యనారాయణ జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారు గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంత కష్టపడ్డారో ఎల్ బి నగర్ ప్రజలందరికి తెలుసు ఈరోజు ని చైర్మెన్ పదవికోసం జక్కిడి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని బదనాం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెపుతారు ఖబర్దార్ బుడ్డా సత్యనారాయణ గారు ఈ కార్యక్రమములో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నగేష్ , మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బొడిగె స్వామి గౌడ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ .సంజు గౌడ్ జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

## దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

## సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమంలో మమేకం కావాలి

## టీఎస్‌యూటీఎఫ్ అవగాహన సదస్సులో

## బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :11 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన ఆరుట్ల జానకిరెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట వంటి ప్రధాన వాణిజ్య, విద్యా, పారిశ్రామిక కేంద్రాన్ని బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ నుంచి తొలగించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా సూర్యాపేటకు రైల్వే సౌకర్యం వస్తుందని చెబుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ కల నెరవేరలేదన్నారు. తాజాగా ప్రతిపాదిత మూడో అలైన్‌మెంట్‌లో



సూర్యాపేటను పక్కన పెట్టడం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను దెబ్బతీసిందని పేర్కొన్నారు.సూర్యాపేట పట్టణానికి ఉన్న వాణిజ్య ప్రాధాన్యత, పెరుగుతున్న జనాభా, విద్యాసంస్థలు, పారిశ్రామిక సంస్థలు, రైస్ మిల్లులు, జాతీయ రహదారి--65పై ఉన్న వ్యూహాత్మక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని బుల్లెట్ ట్రైన్ మార్గంలో సూర్యాపేటను తప్పనిసరిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.బుల్లెట్ ట్రైన్ సాధన కోసం దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను కలిసి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అవసరాన్ని వివరించామని చెప్పారు. ప్రజాప్రతినిధులపై ప్రజా ఒత్తిడి తీసుకువచ్చి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ నెల 13వ తేదీ నుంచి ర్యాలీలు, రిలే నిరాహార దీక్షలు, వంటావార్పు, జలదీక్ష, జాతీయ రహదారి--65 ముట్టడి, జిల్లా బంద్ వంటి దశలవారీ ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, విద్యార్థులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వ్యాపారులు, యువత, మహిళలు, ఉద్యోగులు, మేధావులు సహా సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమంలో మమేకం కావాలని పిలుపునిచ్చారు.టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్, టాప్రా,జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె యాదగిరి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు వెలుగు రమేష్, చిలుక రమేష్, డి.లాలు, డి.పాపి రెడ్డి, ఎన్ వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీను, బి. ఆనంద్, ప్రముఖ జర్నలిస్టు భూపతి రాములు, నాయకులు అల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.....

ప్రపంచంలోనే మత సామరస్యానికి, సమైక్యతకు కాజీపేటలోని హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా ప్రసిద్ధి చెందిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గాను దర్గా పీఠాధిపతి జనాబ్ (సయ్యద్ గులాం అఫ్జల్ బియాబాని) ఖుస్రూ పాషాతో కలిసి దర్శించుకొని





ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఉర్సు ఉత్సవాలలో అన్ని మతాల వారు పాల్గొనడం సర్వమత ఐక్యతకు నిదర్శనం అని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా సోదరాబావంతో కలిసి మెలిసి ఉండేందుకు ఈ ఉర్సు ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండే కాకుండా విదేశాల నుండి కూడా భక్తులు రావడం దర్గా విశిష్టతకు నిదర్శనం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత



పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నరసింహ గారిని బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో శాలువాతో సన్మానించి నా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గౌర్ల ఐలేష్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నా రోజు రత్నం చారి రాష్ట్ర ఉపాధ్యక్షులు లగిశెట్టి అశోక్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమాకుల కిరణ్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్ బీసీ నాయకులు మల్లేష్ యాదవ్ మరియు లంబ స్వామి తదితరులు పాల్గొన్నారు జై బిసి





# కంటి వైద్య సేవలు



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 05వ వార్డుకి చెందిన బుడిగె సతీష్ జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..







నల్గొండ జిల్లా :-

కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఉగ్గిడి శ్రీనివాస్ గారి తండ్రి ఉగ్గిడి పెద్ద మల్లయ్య గారు మరణించగా వారి స్వగ్రామమైన తిప్పర్తి మండలం సర్వారాం గ్రామంలో వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, మిర్యాలగూడ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారు..డిసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత గారు..





నకిరేకల్

నకిరేకల్, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్







ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో పాటు, ఆపరేషన్ అనంతరం ఉచిత కంటి అద్దాలను కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలో నాలుగు రోజుల పాటు ఇలాంటి ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గారు వెల్లడించారు. గత ఏడాది సుమారు 1,000 మందికి కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన కంటి చూపును అందించడమే లక్ష్యంగా ఈ సేవలను మరింత విస్తరిస్తామని ఎమ్మెల్యే గారు అన్నారు. ప్రజలందరూ ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి గారు , గ్రాజూ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు గారు పుష్పగిరి ఆసుపత్రి డాక్టర్ రాజేష్ గారు మరియు వారి బృందం, మండల పార్టీ అధ్యక్షులు గాదగోని కొండయ్య గారు, టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న గారు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు





నకిరేకల్ మండల కేంద్రంలోని వీూణు కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా మండలంలోని గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న అభివృద్ధి



కార్యక్రమాల పురోగతిని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్షించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు తదితర ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన పాలన, సేవలు అందించేలా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం గారు సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, వీూజ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







నార్కెట్‌పల్లి మండల కేంద్రంలోని వీూణు కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు, సామర్థ్య వృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి ప్రాథమిక వసతులను మరింత మెరుగుపరచాలని సూచించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గారు కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేసి, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, వీూజ లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నకిరేకల్ నియోజకవర్గం :-

కేతపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మునగ కోటయ్య గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..





# ఎం.ఆర్.వి. ప్రసాద్ స్మారకార్థం విద్యార్థులకు నగదు బహుమతులు, గోల్డ్ మెడల్స్



**నల్లగొండ, ఆగస్టు 11 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

ఎం.ఆర్.వి. ప్రసాద్ ఎం.ఏ. భవాని మెమోరియల్ ట్రస్ట్, గుంటూరు ఆధ్వర్యంలో ఎం.ఆర్.వి. ప్రసాద్ సంస్మరణార్థం స్థానిక నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎం.ఆర్.వి. ప్రసాద్ గతంలో నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా, అనంతరం కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందించారు. దురదృష్టవశాత్తు ఆయన కళాశాలలో సేవలందిస్తున్న సమయంలోనే మృతి చెందారు. ఆయన స్మృతిని చిరస్థాయిగా నిలిపేందుకు కుటుంబ సభ్యులు చారిటీని ఏర్పాటు చేసి, 2005-06 విద్యా సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం కళాశాలలో భౌతిక శాస్త్రంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా గుండెబోయిన అక్షయ, జాల శిరీష, గోసుల అఖిల, పగిళ్ల అనూష, కుమ్మరికుంట్ల అక్షయ, హిమవంతులు బహుమతులను అందుకున్నారు. ట్రస్ట్ చైర్మన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్‌పై అవగాహనను పెంపొందించుకోవడంతో పాటు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గతంలో సైన్స్ రంగంలో విశేష కృషి చేసిన మహనీయులను ఎల్లవేళలా గుర్తుంచుకుని, వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఎం.ఆర్.వి. ప్రసాద్ కుమారుడు సుబ్రహ్మణ్యేశ్వర కుమార్, కోడలు హిమబిందు, మనవరాలు భవాని ప్రజ్ఞ, పూర్వ విద్యార్థులు శేఖర్, మిట్టపల్లి రామన్న, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తరంగి రవికుమార్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి మెరిట్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు ఎం. వెంకటరెడ్డి, డాక్టర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారంతోనే మాదిగలకు విముక్తి: వంగపల్లి



**నల్లగొండ, ఆగస్టు 11 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

మాదిగల అభివృద్ధి, హక్కుల సాధనకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కీలకమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవనంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో మాదిగలు అత్యధిక జనాభా కలిగిన వర్గాల్లో ఒకరైనప్పటికీ విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. 32 ఏళ్లుగా సాగించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం విజయవంతమైందని, ఈ విజయాన్ని మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. ఉద్యమాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వర్గీకరణ సాధించామని పేర్కొన్నారు. తెలంగాణలో 9 శాతం వర్గీకరణతో రిజర్వేషన్ల కోసం సాగిన పోరాటం ఒక దశకు చేరిందని, ఇక రాజ్యాధికారంలో మాదిగలకు సముచిత వాటా కోసం ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. అధికారంలో భాగస్వామ్యం లేని కులాలు చరిత్రలో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని మహనీయులు చెప్పిన విషయాలను గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలను దీటుగా ఎదుర్కొనేలా మాదిగలను రాజ్యాధికారం దిశగా సమీకరించి, ఉద్యమాలు చేపడతామని వంగపల్లి శ్రీనివాస్ మాదిగ తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు నకిరేకంటి అంజయ్య, జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్ మాదిగ, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మొండికత్తి అశోక్, కొమ్ము లింగస్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మట్టి పరిమళాన్ని తరతరాలకు అందిస్తున్న వారసులు కళాకారులు..

## రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ





తెలంగాణ అంటే కేవలం ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని, తెలంగాణ అంటే ఒక జీవన సంస్కృతి... తెలంగాణ అంటే ఆట, పాటల పుట్ట... తెలంగాణ అంటే విభిన్న సంస్కృతుల, సంప్రదాయాల గడ్డ... తెలంగాణ అంటే పల్లె మట్టి పరిమళమని, ఆ మట్టి పరిమళాన్ని తరతరాలకు అందిస్తున్న గొప్ప వారసులు మన జానపద కళాకారులని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఖఔజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు. మంగళవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, గాజుల రామారంలోని పద్మావతి కన్వెన్షన్ లో, "కలాలు, గలాల వేదిక" నిర్వహించిన బోనాల కళా జాతరకు ఆయన ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రముఖ ప్రజా గాయకుడు దరువు అంజన్న ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, పుస్తకాల్లో లేని చరిత్రను పాటల ద్వారా ప్రజలకు నేర్పి, వారిని చైతన్య పరిచేవాళ్ళే ప్రజా కళాకారులని, సామాన్యుల జీవితాలను, రైతుల కష్టాలను, కూలీల మహిళల భావాలను, పల్లె జీవనాన్ని తమ కళలో ప్రతిబింబించిన ఘనత కళాకారులకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. కళాకారుడి చేతిలోని డప్పు కేవలం ఒక వాయిద్యం మాత్రమే కాదని, అది ప్రజల గుండె చప్పుడని, అతని గొంతులో వినిపించే పాట కేవలం వినోదం మాత్రమే కాదని, అది సమాజానికి ఒక సందేశం, ఒక చైతన్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే కళాకారుడిని కేవలం వినోదం అందించే వ్యక్తిగ కాకుండా, ఒక చరిత్రకారుడిగా, ఒక సామాజిక కార్యకర్తగా, ఒక చైతన్యవంతుడిగా, ప్రజల గొంతుక చూడాలని విరాహత్ అలీ అన్నారు. కళ బతికితే సంస్కృతి బతుకుతుందని, సంస్కృతి బతికితే సమాజం బతుకుతుందని, సమాజం బతికితే మన అస్తిత్వం బతుకుతుందని ఆయన స్పష్టం చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జి. బాల్ రాజ్ గౌడ్ తో పాటు కళాకారులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్రూర్ మాజీ సర్పంచ్ పెదగాని సోమన్న గారి తల్లి గారైన పెదగాని సోమక్క గారికి నివాళులర్పించిన టీఎంయూ డిపో సెక్రెటరీ రవీందర్, మల్లికార్జున్, వెంకన్న, రమేష్ , వెంకటయ్య మరియు వెంకన్న తదితరులు తొర్రూర్ డిపో ఆర్టీసీ కార్మిక నాయకులు నివాళు లర్పించడం జరిగింది.



యాదాద్రి భువనగిరి వీ\౹ా జిల్లా సదస్సు జయప్రదం చేయుటకు బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న. వీ\౹ా రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ. వీ \౹ా ౹ా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాది

# సూర్యాపేటలో ఐసీసీ ఎస్ఎల్ నూతన బ్రాంచ్ త్వరలో ప్రారంభం

## ఏపీ ఑ తెలంగాణ అడ్వైజర్ ఆఫీసర్ గుడిమెట్ల మహేశ్వర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :11 ( అన్వేషనేత్రం ):**

1998 లో స్థాపించబడిన ప్రతిష్టాత్మక మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ. సంస్థ తన సేవల ద్వారా దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సాధించిందని ఐసీసీ ఎస్ ఎల్ మార్కెటింగ్ హెడ్ మరియు ఏపీ ఑ తెలంగాణ అడ్వైజరీ ఆఫీసర్ శ్రీ గుడిమెట్ల మహేశ్వర్ అన్నారు. 09-08-2026, సూర్యాపేటలోని ట్రిబుల్ ఆర్ బాంకెట్ అండ్ హాల్ సుమారు 100 మంది సభ్యులు మరియు మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్న ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఐసీసీ ఎస్ ఎల్ మార్కెటింగ్ హెడ్ మరియు ఏపీ ఑ తెలంగాణ అడ్వైజరీ ఆఫీసర్ శ్రీ గుడిమెట్ల మహేశ్వర్ హాజరై, సంస్థ కార్యకలాపాలు, నూతన బ్రాంచ్ ప్రారంభం, ఉపాధి అవకాశాలు మరియు వ్యాపార అభివృద్ధి అంశాలపై వివరించారు. ఈ ప్రతిష్టాత్మక సంస్థ కార్యకలాపాలను సూర్యాపేటలో ప్రారంభించబోతున్నామని తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ బ్రాంచ్ ద్వారా సూర్యాపేట ప్రాంతంలోని అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, స్థానిక వ్యాపారస్తులకు వ్యాపార రుణాలు మరియు ఆర్థిక సేవలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడనుంది. సూర్యాపేట బ్రాంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్న ప్రముఖులు, బాసాని వెంకటయ్యజీడి వీరస్వామి నాయిని శ్రీనివాసరావుఆకారపు రమేష్ శ్రీరాముల ఆంజనేయులు గద్దె నాగ స్వామి వారి అమూల్యమైన సహకారం, ప్రోత్సాహం మరియు కృషికి హృదయపూర్వక ధన్యవాదాలుసూర్యాపేట సమావేశం 09 ఆగస్టు 2026సూర్యాపేటలో ఐసీసీ ఎస్ ఎల్ బ్రాంచ్ త్వరలో ప్రారంభం కానుండటంపై సమావేశానికి హాజరైన వారు హర్షం వ్యక్తం చేశారు. బ్రాంచ్ అభివృద్ధికి తమ వంతు సహకారం




అందిస్తామని తెలిపారు. అలాగే, సంస్థ ద్వారా తమకు మరియు స్థానిక యువతకు మంచి ఉపాధి మరియు వ్యాపార అవకాశాలు లభించనున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు ఇది ఒక శుభ పరిణామం!సూర్యాపేటలో ఇండియన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన బ్రాంచ్ త్వరలో ప్రారంభం కానుండటం ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాలకు మరియు స్థానిక వ్యాపారస్తుల ప్రగతికి ఒక మంచి ముందడుగు వేయాలని బ్రాంచ్ యజమానులు కోరారు.




ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి గాంధీ భవన్ లో ప్రతి బుధవారం జరిగే "ప్రజలతో ముఖాముఖి" కార్యక్రమంలో గౌరవ శ్రీ శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు
సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్,
పరిశ్రమలు మరియు వాణిజ్యం,
శాసన వ్యవహారాలుమంత్రివర్యులు పాల్గొననున్నారు.
గాంధీ భవన్, హైదరాబాద్. బుధవారం 12-08-2026
ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం గం. 12:00ల
వరకు
మీ
హైమా తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ బలం




ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమానికి భారీ ప్రజాదరణ.
ప్రజల ఆశీస్సులతో మరోసారి అధికారంలోకి వస్తాం..
క్విట్ ఇండియా స్ఫూర్తిని యువత కొనసాగించాలి.
ప్రజా ఉద్యమాలే
ప్రజాస్వామ్యానికి బలం..
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట





## వామప్ మ్యాచ్‌లో పోరాడుతోన్న భారత్

శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా జరుగుతున్న వామప్ మ్యాచ్‌లో భారత్ పోరాడుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 90 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగులు చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. భారత్ ఇంకా శ్రీలంక కంటే 6 పరుగుల వెనుకంజలో ఉంది. రెండో రోజు ఆటలో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. విశ్వ ఫెర్నాండో వేసిన తొలి ఓవర్ రెండో బంతికే యశస్వి జైస్వాల్(0).. దిలుమ్ సుదీర్‌కు క్యాచ్ ఇచ్చి సిల్వర్ డక్‌గా వెనుదిరిగాడు. వైడ్‌బాల్‌ను వెంటాడి మరీ మూల్యం చెల్లించుకున్నాడు.

## లియోనల్ మెస్సీ హత్యకు కుట్ర..

ఇటీవల ముగిసిన ఫిఫా ప్రపంచకప్ 2026 సందర్భంగా అర్జెంటీనా స్టార్, ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీ హ్యతకు కుట్ర జరిగినట్లు తెలుస్తోంది. ఈ అర్జెంటీనా దిగ్గజాన్ని లక్ష్యంగా చేసుకొని టెర్రర్ అటాక్ ప్లాన్ చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. లియోనెల్ మెస్సీని హత్య చేయాలని ఉగ్రమూకలు ప్రయత్నించాయని స్పానిష్ న్యూస్ పేపర్ కథనం ప్రచురించింది. ఇందుకు సంబంధించిన పక్కా సమాచారం అమెరికా పోలీసుల వద్ద ఉందని పేర్కొంది. అయితే ఈ ప్రయత్నాలను అమెరికా ఎఫ్‌బీఐ, అంతర్జాతీయ పోలీస్ సహకార విభాగం నేతృత్వంలోని సెక్యూరిటీ నెట్‌వర్క్ సమర్థవంతంగా ఎదుర్కొన్నాయని ఆ కథనంలో తెలిపింది. ఆత్మహుతి దాడితో మెస్సిని చంపాలని ఉగ్రమూకలు ప్రయత్నించాయని వెల్లడించింది. మెస్సి హ్యతకు సంబంధించి ఓ దుండగుడు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ పెట్టినట్లు కూడా ఆ కథనంలో పేర్కొన్నారు. 'నా శరీరానికి నాలుగు బాంబులు పెట్టుకొని మెస్సీని పేల్చేసేందుకు అట్లాంటా స్టేడియానికి వెళ్తున్నా'అని నిందితుడు పోస్ట్ పెట్టి తొలిగించినట్లు సమచారం. ఈ పోస్ట్‌తో అప్రమత్తమైన భద్రతా అధికారులు ఉన్నత స్థాయిలో సమీక్షించి కఠిన చర్యలు తీసుకున్నట్లు స్పానిష్ పత్రిక వెల్లడించింది. డాలస్ ఎయిర్ పోర్ట్‌కు వచ్చిన ఓ ఫోన్ కాల్‌ను కూడా అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. ఇంట్లో తయారు చేసిన బాంబులతోపాటు ఏఆర్-15 తుపాకీతో స్టేడియానికి వెళ్తున్నట్లు ఆ అనుమానితుడు పేర్కొన్నాడని ఆ కథనంలో రాసుకొచ్చారు. మెస్సితో పాటు ఇతర క్రీడాకారులు, పోలీస్ అధికారులను కూడా లక్ష్యంగా చేసుకున్నారని భద్రతా సిబ్బంది గుర్తించారు. లియోనెల్ మెస్సీతో పాటు క్రిస్టియానో రొనాల్డో కూడా వారి జాబితాలో ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. పోర్చుగల్ ఫుట్‌బాల్ టీమ్ బస ఎక్కడని ఆరా తీసినట్లు కూడా పోలీసుల దృష్టికి వచ్చింది. దాంతో అప్పటి నుంచి భద్రతపరంగా అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు తెలుస్తోంది. చివరికి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఫిఫా ప్రపంచకప్ ప్రశాంతంగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఫిఫా ప్రపంచకప్‌లో స్పెయిన్ విజేతగా నిలవగా.. అర్జెంటీనా రన్నరప్‌తో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే.






## టీమిండియాకు గాయాల బెడద

శ్రీలంక పర్యటనలో ఉన్న టీమిండియాను గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో ఈ పర్యటనకు దూరం కాగా.. జాగా ఈ జాబితాలో సాయి సుదర్శన్ చేరాడు. కాలి బొటన వేలి గాయంతో ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. భారత్-ఏ తరఫున శ్రీలంక-ఏతో జరిగిన సిరీస్‌లో సాయి సుదర్శన్ కాలి వేలికి గాయమైంది. అయినా శ్రీలకంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సాయి సుదర్శన్‌ను ఎంపిక చేసిన సెలెక్టర్లు.. ఫిట్‌నెస్ నిరూపించుకుంటే సిరీస్‌లో కొనసాగుతాడని తెలిపారు. అయితే తాజాగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో సాయి సుదర్శన్ గాయం తగ్గలేదని తేలింది. దాంతో అతను ఈ సిరీస్ మొత్తానికి దూరం కావాల్సి వచ్చింది. అయితే సాయి సుదర్శన్ దూరమవ్వడంపై బీసీసీఐ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఆ సమయంలోనే అతనికి రిప్లేస్‌మెంట్‌గా మరో ఆటగాడిని ఎంపిక చేయవచ్చు. సాయి సుదర్శన్ స్థానంలో తెలుగు తేజం షేక్ రషీద్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన షేక్ రషీద్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మెరుగైన రికార్డ్ ఉంది. ముఖ్యంగా టాపార్డర్ బ్యాటర్‌గా అతని రికార్డ్స్ మెరుగ్గా ఉన్నాయి. ఇప్పటి వరకు 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షేక్ రషీద్ 46.64 సగటుతో 1959 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇటీవల శ్రీలంక-ఏ జరిగిన అనధికారిక టెస్ట్ సిరీస్‌లోనూ షేక్ రషీద్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 63, 20, 45 పరుగులతో రాణించాడు. అయితే షేక్ రషీద్‌కు సర్ఫరాజ్ ఖాన్‌తో పోటీ నెలకొంది. అయితే ఐపీఎల్ తర్వాత సర్ఫరాజ్ ఖాన్ ఎలాంటి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడలేదు. సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తే సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం లభిస్తుంది. సెలెక్టర్లు సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు షేక్ రషీద్ పేర్లను సాయి సుదర్శన్‌కు రిప్లేస్‌మెంట్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రుతురాజ్ గైక్వాడ్ కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA




## రామాయణ తొలుత విదేశాల్లో విడుదల

రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి నవంబర్ 8 రోజే విడుదల చేస్తాం అని చెప్పారు. దిగ్గజ దర్శకుడు నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ బ్జడెట్ దృశ్యకావ్యంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు.

## 12న ఇరుముడి ట్రైలర్ విడుదలకు సన్నాహాలు

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి' ట్రైలర్‌ను ఆగస్టు 12న విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.

ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434